సీఎం జగన్ పాలనలోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి


ఉండిలో డిజిటల్ బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్, ఉపసర్పంచ్


భీమవరం అర్బన్: శ్రీరామపురంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు


భీమవరం (ప్రకాశంచౌక్): 21వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉండి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రం సర్వతోముకాభివృద్ధి సాధ్యమైందని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి అన్నారు.సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కల్యాణ్ వర్మ ఆధ్వర్యంలో బుధవారం ఉండి ఒకటో సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును ప్రారంభించిన అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తదితరులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా వైఎస్సార్ సీపీ నాయకులంటే చాలా గౌరవంగా ఉన్నారన్నారు. దానికి కారణం గత ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలన్నీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని తెలిపారు. ఉండి సచివాలయం–1లో ప్రజలకు డీబీటీ, నాన్‌డీబీటీ పద్ధతిలో మొత్తం రూ.25.93 కోట్లు సంక్షేమ లబ్ధిని ప్రజలకు అందించినట్టు తెలిపారు. ఉండి గ్రామానికి మొత్తం సుమారు రూ.100 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఎంపీటీసీ వీరమల్లు సత్యవతి, రణస్తుల మహంకాళి, కమతం బెనర్జీ, కరిమెరక శివనాగరాజు, కరిమెరక మల్లికార్జున, గుండాబత్తుల సుబ్బారావు, బొచ్చా అచ్చారావు, శేషాద్రి శ్రీను, బడుగు బాలాజీ, జంపా నాగేశ్వరరావు, సిరికి ఎర్రయ్య, కన్నా సాహెబ్, మల్లేశ్వరరావు, గాంధీరాజు, అంగర సునీల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు

భీమవరం అర్బన్: అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతిల్లు సమకూర్చడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. మండలంలోని శ్రీరామపురం గ్రామంలో బుధవారం ఏఎంసీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి గత నాలుగున్నరేళ్లలో సంక్షేమ లబ్ధి, అభివృద్ధి పనులు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు పేదవాడికి సెంటు భూమి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. జన్మభూమి సభలలో ఓట్ల కోసం పేదల నుంచి దరఖాస్తులు స్వీకరించి మరునాడు బుట్ట దాఖలు చేసేవారని గుర్తు చేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలిదిండి ఫణిరాజు, కలిదిండి సోమసుందరరాజు, కలిదిండి బలరామరాజు, పెన్మెత్స సత్యనారాయణరాజు, చింతా ఏసురత్నం, పెదకాపు, అల్లూరి కృష్ణంరాజు, కలిదిండి మురళీకృష్ణంరాజు, అప్పలరాజు, కొట్టి కుటుంబరావు, పెనుమాల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

భీమవరం పట్టణంలో..

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక 21వ వార్డులో మంగళవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వార్డు ఇన్‌చార్జ్ గుంటి ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వార్డులో ర్యాలీ నిర్వహించి, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన ప్రజలకు అందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోడె యుగంధర్, నల్లం రాంబాబు, నందమూరి ఆంజనేయులు, గాదిరాజు రామరాజు, జంగం మాణిక్యాలరావు, ఎండీ కరీముల్లా బాష, జక్రి, జాకోబు, రాజేంద్ర, ఎడ్వర్డ్, పులవర్తి రాజు, తుళ్లూరి చంటి, విజయలక్ష్మి, పరమేశ్, పెన్నాడ శ్రీను, ఇంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం జగన్‌తోనే సాధ్యం


వీరవాసరం: బలుసుగొయ్యిలపాలెంలో మాట్లాడుతున్న ఏఎంసీ ఛైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని ఏఎంసీ ఛైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు తెలిపారు. బలుసుగొయ్యిలపాలెం సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎంసీ ఛైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ బలుసుగొయ్యిపాలెం సచివాలయం పరిధిలో సుమారు 30 కోట్ల రూపాయల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. అనంతరం సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గొలగాని సత్యనారాయణ, ఇళ్ల పూర్ణ భారతి, పంజా శ్రీనివాస్, ఇళ్ల శ్రీనివాస్, ప్రవీణ్, పంజా సురేష్, గూడూరి ఓంకార్, గెద్దం భాస్కరరావు, చికిలే మంగతాయారు, జంపన సూర్యనారాయణరాజు, సీహెచ్ అప్పారావు, చికిలే మంగతాయారు, జంపన సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ముంపు బాధితుల్ని ఆదుకున్న ప్రభుత్వం

- ఎంపీపీ జయలక్ష్మి వెల్లడి
- ఆకివీడులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం


ఆకివీడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కరారి జయలక్ష్మి

ఆకివీడు: మిచాంగ్ తుపాను ప్రభావంతో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజల్ని అప్రమత్తం చేసి, ఆదుకోవడంలో ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలు ప్రశంసిస్తున్నారని ఎంపీపీ కరారి జయలక్ష్మి చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ మండలంలో అత్యధికంగా వర్షపాతం కురవడంతో పలు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాసం కల్పించామన్నారు. వర్షం తగ్గిన వెంటనే వారికి ప్రభుత్వ సహాయం, నిత్యవసర వస్తువులు అందజేశామని ఎంపీపీ చెప్పారు. నష్టపోయిన రైతులకు జనవరిలో నష్టపరిహారం, వెంటనే బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందన్నారు. భీమవరం నుంచి విజయవాడ వెళ్లేందుకు జాతీయ రహదారి- 216 రూటులో ఆర్టీసీ బస్సులను విజయవాడకు నడపాలని జయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈఓపీఆర్‌డీ సుబ్బారావు మాట్లాడుతూ పంచాయతీల ఆదాయం కోసం ఇంటి పన్ను వసూళ్లను వేగవంత చేయాలన్నారు.ఎంఈఓ రవీంద్ర, ఏఓ ప్రియాంక, పీఆర్ జేఈ రమణమ్మ, హౌసింగ్ ఏఈ భాస్కరరాజు, ఎమ్మార్వో విజయలక్ష్మి, ఏఓ శ్రీకర్, ఎంపీడీఓ కందుల వాణి మాట్లాడారు. సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి మండల పరిషత్ నిర్వహించే సంవత్సరీక బడ్జెట్ పార్టు-1ను బుధవారం సర్వసభ్య సమావేశం ఆమోదించిందని ఎంపీడీఓ కందుల వాణి వివరించారు.

మోసపూరిత మాటలతో డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు

తణుకు: తమ ఉత్పత్తులు వాడితే బరువు తగ్గుతారంటూ, వాటి కోసం డబ్బులు కట్టాలంటూ తణుకుకు చెందిన కొందరు మోసం చేస్తున్నారంటూ పిల్లి శ్రీశ్రీ అనే వ్యక్తి మంగళవారం రాత్రి పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తణుకులో పలు ప్రాంతాల్లో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి మోసపూరిత మాటలతో డబ్బులు వసూలు చేస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. దిగువ మధ్య తరగతి కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ఈ దందాపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. దీనిపై ఎలాంటి కేసు నమోదు కాలేదని పట్టణ పోలీసులు తెలిపారు.

నేడు యూపీఎఫ్ క్రిస్మస్ వేడుక

ఉండి: యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (యూపీఎఫ్) మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం వాగ్దాన ప్రెయర్ మినిస్ట్రీస్ చర్చ్ ఉండిలో ఉదయం 9:30 క్రిస్మస్ వేడుక నిర్వహిస్తున్నట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు.డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ముఖ్య అతిథిగా విచేస్తున్నారని,వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మేడిద జాన్సన్ క్రిస్మస్ సందేశం అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి యూపీఎఫ్ సభ్యులంతా తప్పక హాజరు కావాలని వారు కోరారు.

విద్యుత్ ఇంధన పొదుపు వారోత్సవాలు

ఉండి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 12 నుంచి నిర్వహిస్తున్న విద్యుత్ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా 14వ తేదీ గురువారం ఉదయం 9 నుంచి భీమవరం ప్రకాశంచౌక్‌లో నిర్వహించే ర్యాలీకి మండలంలోని విద్యుత్ సిబ్బంది తప్పక హాజరు కావాలని ఏఈ మాధవరాజు తెలిపారు. విద్యుత్, ఇంధన పొదుపుపై ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు.

లైన్‌మెన్‌కు ఎల్‌ఐగా పదోన్నతి

ఉండి: ఉండి విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న మండా సురేష్ లైన్ ఇన్‌స్పెక్టర్ (ఎల్‌ఐ)గా పదోన్నతి పొందారు. ఉండి నుంచి భీమవరం సెక్షన్ డీ3కి పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్‌ఖాన్ చేతుల మీదుగా పదోన్నతి పత్రాలు పొందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ ఏడీఈ శ్రీనివాసరావు, ఉండి ఏఈ మాధవరాజు, విద్యుత్ సిబ్బంది సురేష్‌ను అభినందించారు.

వైఎస్సార్ సీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి


గరగపర్రులో పైప్‌లైన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరు: వైఎస్సార్ సీపీ పాలనలో వైస్ జగన్ నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. బుధవారం ఆయన గరగపర్రులో జల్‌జీవన్ పథకంలో మంజూరైన రూ.3.50 లక్షలతో ఎస్సీ కాలనీలో పైప్‌లైన్ నిర్మాణానికి, కోడుగట్టు రాజులు వీధి ప్రాంతంలో జెడ్పీ నిధులు రూ.10 లక్షలతో, ఊర చెరువు ప్రాంతంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ రూ.4 లక్షల నిధులతో డ్రెయినేజీల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని మౌలిక వసతుల కల్పనలో ఈ ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోందని అన్నారు. ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు మాట్లాడుతూ గరగపర్రులో రూ.44 లక్షలు జలజీవన్ నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుతం రూ.3.5 లక్షలతో పైప్‌లైన్ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, ఉప సర్పంచ్ తోకల సునీత సాల్మన్ రాజు, వత్సవాయి రామరాజు, ఎంపీటీసీ షేక్ పాపా సాహెబ్, తమ్మిశెట్టి అబ్బులు,కోడూరి నాగేశ్వరరావు, భూపతి రాజు వంశీ కృష్ణంరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, చింతలపాటి సూర్యనారాయణ రాజు, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన జీవితం గడపాలి


చెరుకువాడ ఏఐసీఎఫ్ క్రిస్మస్ వేడుకలో డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్‌ను సత్కరిస్తున్న క్రైస్తవ నాయకులు

ఉండి: ఏసుక్రీస్తు బోధనలకు అనుగుణంగా అందరూ క్షమాగుణం కలిగి, పరోపకారం చేస్తూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలోని చెరుకువాడ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ హాల్‌లో ఆల్ ఇండియన్ క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను మంగళవారం రాత్రి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీవీఎల్‌ను ఏఐసీఎఫ్ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్రపాటి అనిత,సర్పంచ్ కొండవేటి శివయ్య, జెడ్పీటీసీ రణస్తుల మహంకాళి, యేడిద వెంకటేశ్వరరావు, కొండవేటి సత్యనారాయణ, గాలి సామ్రాజ్యం, సూరవరపు వెంకటాచార్యులు, ఏఐసీఎఫ్ నాయకులు మత్తే రాజ్‌కుమార్, డాక్టర్ రత్నకుమార్ మెడవంక, గుర్రం జార్జ్ బెన్హర్, తాడేపల్లి జాకబ్ చిరంజీవిరాజు, బొబ్బనపల్లి సుందరదాస్, ఏ బిల్‌మోరియా పాల్గొన్నారు.

పిప్పళ్ల ప్రసాద్‌కు సత్కారం


పిప్పిళ్ల ప్రసాద్‌ను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశం చౌక్): భారతదేశ శాస్త్రీయ సంప్రదాయ సంగీతాన్ని ఆరు దేశాల్లో చాటిచెప్పి విదేశీయుల సత్కారాలు పొంది తిరిగి స్వగ్రామం భీమవరంకు విచ్చేసిన ప్రముఖ సంగీత విద్వాంసులు పిప్పళ్ల ప్రసాద్‌రావును శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డులోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, కార్యదర్శి కుక్కల బాల మాట్లాడుతూ దేశ విదేశాల్లో మన సంగీత కళను చాటి దేశానికి,పుట్టిన ప్రాంతానికి పిప్పళ్ల ప్రసాద్ ఏంతో గౌరవాన్ని తీసుకువచ్చారన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగ సాయి మాట్లాడుతూ నవంబర్ 11 నుంచి డిసెంబర్ 6 వరకు దక్షిణ ఆఫ్రికా, కెన్యా, యుగాండా, పంజనియా తదితర 6 దేశాల్లో ప్రసాద్ సంగీత, భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. అనంతరం పిప్పళ్ల ప్రసాద్‌ను స్వచ్ఛంద సంస్థలు కళాకారులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళా రంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, పోకాస్ నాటక పరిషత్ గొన్నాబత్తుల మల్లేశ్వరరావు, చక్రవర్తి, ప్రజా నాట్య మండలి జిల్లా సభ్యులు ఎం.సీతారామప్రసాద్, భట్టిప్రోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

15న పాలకొల్లులో ఎస్‌ఎఫ్‌ఐ 45వ జిల్లా మహాసభ

భీమవరం: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) జిల్లా 45వ మహాసభలు డిసెంబర్ 15, 16తేదీల్లో పాలకొల్లు లయన్స్ క్లబ్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాసు, పెద్దిరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు భారీ బహిరంగసభ జరుగుతుందని సభకు ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ హాజరవుతారని పేర్కొన్నారు.

అత్తిలిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం


అత్తిలి ఎంపీయూపీ స్కూల్‌లో దివ్యాంగులకు బహుమతులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

అత్తిలి: ప్రత్యేక అవసరాలు గల పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపి, ప్రభుత్వం వారికి కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మక్కా సూర్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం అత్తిలి ఎంపీయూపీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పించడానికి ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్‌కి పంపాలన్నారు. ఈసందర్భంగా పాటలు, నృత్యాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు, ఎంఈఓలు ఎన్ రమేష్, ఎంవీఎల్‌కే ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీఏ విజయ్‌కుమార్, ఆరవల్లి జడ్పీ ఉన్నతపాఠశాల హెచ్‌ఎం బి ధనలక్ష్మిభూషణం, శ్రీకృష్ణమావుళయ్య, మండల ప్రత్యేక ఉపాధ్యాయులు జుత్తిగ ఏసురాజు, కె నాగరమ్య, కెఎస్ గట్టు పాఠశాల ఉపాధ్యాయులు కుమారిరామారావు తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో విజేతలకు అభినందనలు

తాడేపల్లిగూడెం (టీటీసీ): యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ నిర్వహించిన నాల్గోవ స్టేట్ యోగాసన చాంపియన్ షిప్ పోటీలు ఇటీవల నిర్వహించారు. తణుకు నుంచి కార్తికేయ ఉషా దుర్గకు సంప్రదాయ యోగాలో మొదటి స్థానం గోల్డ్ మెడల్, ఆర్టిస్టిక్ సోల్ విభాగంలో మొదటి స్థానం గోల్డ్ మెడల్, భీమవరం నుంచి బి.ధన మాధవి రెండో స్థానం, జి.అరుణకుమారి, టి.రవీంద్రబాబులకు మూడో స్థానం, సంప్రదాయ యోగాలో తాడేపల్లిగూడెం నుంచి బడుగు చంద్రశేఖర్ నాల్గొవ స్థానం సాధించారు. విజేతలను బుధవారం పలువురు అభినందించారు.

ఆస్పత్రి వద్ద ఆందోళన

తాడేపల్లిగూడెం అర్బన్ : పట్టణానికి చెందిన షేక్ నాగూర్ సాహేబ్ (77) చాతిలో నొప్పిగా ఉండటంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి బుధవారం వచ్చాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. అతని బంధువుల వద్ద నుంచి పత్రాలపై సంతకాలు తీసుకుని వైద్యులు షేక్‌నాగూర్‌కు స్టంట్ వేశారు. కొద్దిసేపటికి సాహేబ్ మృతి చెందడంతో అతని బంధువులు యూనియన్ ఆస్పత్రి వద్ద ఆందోళనకు చేశారు. వైద్య చికిత్స వికటించిన కారణంగానే నాగూర్ సాహేబ్ మృతి చెందాడని బంధువులు వైద్యులతో ఘర్షణకు దిగారు. పట్టణానికి చెందిన కొందరు పెద్దలు కలగచేసుకొని ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో మృతుని బంధువులతో ఆస్పత్రి వైద్యులు సమస్యను పరిష్కరించుకున్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

ఉండి: అదనపుకట్నం కోసం భర్త అతని కుటుంబ సభ్యులు వేధింపులకు గురిచేయడంతో మహిళ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉండి ఇసుకదొడ్డి ప్రాంతానికి చెందిన సాలా సత్యవతికి పెరవలి మండలం అన్నవరప్పాడుకు చెందిన ప్రసాద్‌తో 2006లో వివాహమైంది. కొంతకాలం సంసార జీవితం సజావుగా సాగడంతో ఇద్దరు కుమార్తెలు కలిగారు. కొంతకాలం నుంచి రెండు లక్షల రూపాయలు అదనపు కట్నం తేవాలని లేదా ఇంట్లో ఉండొద్దని భర్త, అత్త, ఆడపడుచు, మరిది వేధించడంతో ఆమె ఉండిలోని పుట్టింటికి వచ్చేసింది. అనంతరం ఉండి పోలీసులకు సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై ఏఎస్సై ఏ సూర్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలపై వినతి

పాలకోడేరు: అంగన్‌వాడీ వర్కర్లు తమ కోర్కెల సాధనకు చేపట్టిన సమ్మెలో భాగంగా రెండో రోజు బుధవారం పాలకోడేరు తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నేలపై బైఠాయించి నిరసన తెలియజేసి నినాదాలు చేశారు. పాలకోడేరు ఎంపీపీ భూపతి రాజుచంటిరాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శేషపు ఆశ్రీయ పాల్గొన్నారు.

విప్పర్రులో వికసిత్ భారత్

పెంటపాడు: మండలంలోని విప్పర్రులో బుధవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఏపీలో బీజేపీ అమలు చేస్తున్న పథకాలు వివరించారు.

క్లుప్తంగా

పేదలకు దుప్పట్ల పంపిణీ


పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న నేవాల వెంకన్న మెమోరియల్ ట్రస్టు ప్రతినిధులు

ఆకివీడు: శీతాకాలం, తుపాను ప్రభావాలతో చలి తీవ్రత పెరుగుతున్నందున పేదలకు దుప్పట్లు అందజేయడం వల్ల రాత్రిపూట కొంత రక్షణ లభిస్తుందని నేవాల వెంకన్న మెమోరియల్ ట్రస్టు ప్రతినిధులు చెప్పారు. స్థానిక ప్రధాన సెంటర్‌లో ట్రస్టు కార్యాలయం వద్ద బుధవారం దుప్పట్లు పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి కాపు వీర్రాజు మాట్లాడుతూ కొన్నేళ్లుగా ట్రస్టు ద్వారా పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ట్రస్టు ప్రతినిధులు నేవాల ప్రసాద్, కాపు గోపాలకృష్ణ, వానపల్లి పెద్దిరాజు పాల్గొన్నారు.

సోమేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవ మూర్తులు ఏర్పాటు


కాళ్ల సోమేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న దృశ్యం

కాళ్ల: స్థానిక గంగా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవమూర్తుల విగ్రహాలను దాతలు బుధవారం బహూకరించారు. గనిశెట్టి సత్యనారాయణ రూస్సీ లక్ష్మీల కుమారుడు జానకి రామవెంకటసత్య నాగమల్లేశ్వర రావు, ఉషా నీరజ మనువడు శ్రీహాస్ ఉత్సవ మూర్తులను అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులతో వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజలు చేసి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలను గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

రీ సర్వేపై గ్రామ సభ


వాంద్రంలో రీసర్వేపై గ్రామ సభ

ఉండి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న రీ సర్వే పనులపై మండలంలోని వాంద్రం గ్రామంలో చివరి గ్రామ సభను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ అధ్యక్షతన బుధవారం గ్రామ సచివాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు.ఈ సభలో గ్రామ పరిధిలో నిర్వహించిన రీసర్వేపై నివేదికను చదివి వినిపించారు.అనంతరం ఎల్‌పీ (ల్యాండ్ పార్సిల్) నంబర్లపై రైతుల అభ్యంతరాలు ఏవైనా ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రత్నవల్లి, గ్రామ సర్వేయర్ చిరంజీవి, వీఆర్వో ఎస్ చిన్నారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జేవీటీ నాయుడు, రైతులు పాల్గొన్నారు.

పోలి పాడ్యమి దీపాలు వెలిగించిన మహిళలు


మార్కండేశ్వరస్వామి ఆలయంలో పోలి పాడ్యమి దీపాలతో మహిళలు

ఆకివీడు: పోలి పాడ్యమి దీపాల్ని మహిళలు భక్తిశ్రద్ధలతో బుధవారం వెలిగించారు. పలు శివాలయాల్లో, తులసి మొక్కల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అరటి దొప్పపై దీపాల్ని వెలిగించి కాలువలోనూ, చెరువుల్లో వదిలారు. ఈ సందర్భంగా స్థానిక రాజరాజేశ్వరి ఆలయ కమిటీ కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ కార్తీక మాసం ఆఖరి రోజు పోలి స్వర్గంగా పిలుస్తారని చెప్పారు. ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని మహాశివుడ్ని ప్రార్థిస్తూ నెల రోజుల పాటు మహిళలు సంప్రదాయాల్ని పాటిస్తూ పూజలు నిర్వహించారని చెప్పారు. ప్రతి కుటుంబం దేదీప్యమానంగా వృద్ధి చెందాలని భగవంతుడ్ని ప్రార్థిస్తారని తెలిపారు.

పీవీఎల్ పరామర్శ

ఆకివీడు: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అన్నం కృష్ణ మాతృమూర్తి సత్యవతి మృతికి డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన నివాసానికి వెళ్లి సత్యవతి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కృష్ణను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మాదివాడలోని వైఎస్సార్ సీపీ నాయకుడు సత్యరాజు బంధువు మహాలక్ష్మి మృతికి సంతాపం తెలిపి ఆమె చిత్రపటానికి పీవీఎల్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు చిక్కాల చిన్నా, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, పుప్పాల పండు, అంబటి రమేష్, మోటుపల్లి కుమారి, తిప్పా దుర్గా భవానీ పాల్గొన్నారు.